

# నేను వుదూ ఎలా చేయాలి ?

మహోన్నత ఆరాధనా కార్యం అయిన వుదూ యొక్క దశలను వివరించే చిత్రాలతో కూడిన వివరణ

# నేను వుదూ ఎలా చేయాలి ?

మహోన్నత ఆరాధనా కార్యం అయిన వుదూ యొక్క దశలను వివరించే చిత్రాలతో కూడిన వివరణ

مركز أصول
OsoulCenter

ح جمعية الدعوة والإرشاد وتوعية الجاليات بالربوة ، ١٤٤٦ هـ

مركز أصول

كيف أتوضأ: شرح مصور لكيفية الوضوء مع وقفات مع هذه الشعيرة العظيمة باللغة التلغو. / مركز اصول - ط ١. .- الرياض ، ١٤٤٦ هـ

٤٨ ص ؛ ١٤.٨ x ٢١ سم

رقم الإيداع: ١٤٤٦/١٩١٥٨
ردمك: ٩٧٨-٦٠٣-٨٤٣٨-٩٩-٢

مركز أصول
Osoul Center
www.osoulcenter.com


- ఈ ప్రచురణ యొక్క రూపకల్పన మరియు అభివృద్ధి ఒసూల్ సెంటర్ ద్వారా జరిగినది.
- సెంటర్ ఈ ప్రచురణను ఏ విధంగానైనా ముద్రించడానికి మరియు ప్రచురించడానికి అనుమతిస్తుంది, అయితే మూలాన్ని సూచించడంతోపాటు వచనం(టెక్స్ట్)లో ఎటువంటి మార్పులు చేయకపోవడం వంటి నిబంధనలకు లోబడి ఉంటుంది.
- ముద్రణ విషయంలో, ఒసూల్ సెంటర్ ఆమోదించిన నాణ్యత ప్రమాణాలకు కట్టుబడి ఉండవలసి ఉంటుంది.

بسم الله الرحمن الرحيم

అనంత కృపాశీలుడు, అపార కరుణామయుడైన అల్లాహ్ పేరుతో



# ముందుమాట

సర్వలోకాల ప్రభువైన అల్లాహ్‌కు మాత్రమే సర్వ స్తుతులు చెల్లుతాయి. సర్వమానవాళి యొక్క దైవప్రవక్త ముహమ్మద్ వారిపై, వారి కుటుంబ సభ్యులు, వారి సహచరులందరిపై అల్లాహ్ యొక్క అనుగ్రహాలు మరియు శాంతి కురియుగాక.

ఇస్లాం అనేది పరిశుభ్రత, పరిశుద్ధతలకు అత్యంత ప్రాధాన్యతనిచ్చే ధర్మం. శరీరం, దుస్తులు మరియు స్థలాలను శుభ్రంగా ఉంచుకోవడంతో పాటు పాపాలు, చెడు ప్రవర్తన, చెడు ఉద్దేశాలు, ఆలోచనల నుండి మనసును పరిశుభ్రం చేసుకోవడం కూడా ఇస్లాంలో ముఖ్యమైన భాగం.

అల్లాహ్ ముస్లిములకు అనేక సందర్భాలలో శుద్ధతను విధిగావించాడు. అందులో ఒకటి నమాజు కోసం తప్పనిసరి చేశాడు. నమాజు అనేది ఇస్లాం యొక్క మూల స్థంబాలలో ఒకటి. ఇది దాసుడికి, అతని ప్రభువుకు మధ్య ఉన్న గొప్ప అనుబంధం. దాని గొప్పతనం ఏమిటంటే అల్లాహ్ నమాజు కోసం అజాన్, మంచి దుస్తులు ధరించడం వంటి గొప్ప ఆచరణాలను ముందుగా చేయాలని విధిగావించాడు. అందులో వుదూ, గుస్ల్, తయమ్ముమ్ ద్వారా శుద్ధత పొందడం కూడా ఉన్నది.



అల్లాహ్ ఇలా సెలవిస్తున్నాడు : "ఓ విశ్వసించిన వారలారా! మీరు నమాజు కొరకు లేచినప్పుడు మీ మొహాలను, మోచేతుల సమేతంగా మీ చేతులను కడుక్కోండి. మీ తలలను మసహ్ చేయండి," చీలమండల వరకు మీ కాళ్ళను కడుక్కోండి. ఒకవేళ మీరు లైంగిక అశుద్ధావస్థకు లోనవుతే స్నానం చేసి పరిశుద్ధులు అవ్వండి. ఒకవేళ మీరు వ్యాధిగ్రస్తులైతే లేక ప్రయాణావస్థలో ఉంటే లేక మీలో ఎవరయినా కాలకృత్యాలు తీర్చుకుని వస్తే లేక మీరు స్త్రీలతో సమాగమం జరిపి ఉంటే - అట్టి పరిస్థితిలో నీరు లభ్యం కాకపోతే పరిశుభ్రమైన మట్టితో 'తయమ్ముమ్' చేసుకోండి. దాన్ని మీ మొహాలపై, చేతులపై తుడుచుకోండి". (అల్ మాయిదా: 6)

దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం)వారు ఇలా సెలవిచ్చారు: "మీలో ఎవరైనా మలమూత్ర విసర్జన చేస్తే, వుదూ చేసే వరకు అతని నమాజు ను అల్లాహ్ స్వీకరించడు." (బుఖారీ, ముస్లిం)

వుదూకు ఎన్నో విశిష్ఠతలు ఉన్నాయి. ఇది విశ్వాసం యొక్క సగభాగం. దీని ద్వారా అల్లాహ్ పాపాలను తొలగిస్తాడు, స్థాయిలను పెంచుతాడు. ఇది స్వర్గానికి ఒక మార్గం. పునరుర్థాన రోజున విశ్వాసులకు ఒక వెలుగు. దీని ద్వారా షైతాన్ యొక్క ముడులు విప్పబడతాయి. పునరుర్థాన రోజున ఈ ఉమ్మత్, అనగా ప్రవక్త(స) వారి అనుచర సమాజానికి ఇది ఒక చిహ్నం. వారు వుదూ యొక్క ప్రభావంతో వారి ముఖాలు, చేతులు, కాళ్ళ నుండి వెలుగు ప్రకాశిస్తున్న స్థితిలో వస్తారు.

అబూ హురైరా (రజియల్లాహు అన్హు) వారి ఉల్లేఖనం : దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం)వారు ఇలా సెలవిచ్చారు: "ఒక ముస్లిము లేదా విశ్వాసి వుదూ చేసినప్పుడు, అతను తన ముఖాన్ని కడుక్కుంటే, అతను తన కళ్ళతో చూసిన ప్రతి పాపం నీటితో లేదా నీటి చివరి బొట్టుతో పాటు బయటకు వస్తుంది. అతను తన చేతులను కడుక్కుంటే, అతని చేతులు చేసిన ప్రతి పాపం నీటితో లేదా నీటి చివరి బొట్టుతో పాటు బయటకు వస్తుంది. అతను తన పాదాలను కడుక్కుంటే, అతని పాదాలు నడిచిన ప్రతి పాపం నీటితో లేదా నీటి చివరి బొట్టుతో పాటు బయటకు వస్తుంది. చివరికి అతను పాపాల నుండి స్వచ్ఛముగా బయటకు వస్తాడు." (ముస్లిం)

వారు (రజియల్లాహు అన్హు) దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం)వారు ఇలా సెలవిస్తున్నపుడు విన్నారు: "నిజంగా నా ఉమ్మత్ వారు పునరుర్థాన రోజున వుదూ యొక్క ప్రభావంతో వారి నుదురులు, చేతులు, కాళ్ళు ప్రకాశిస్తున్న స్థితిలో వస్తారు." (బుఖారీ, ముస్లిం)



# విషయసూచిక

| విషయం | | పేజీ నంబరు |
|---|---|---|
| 1 | ఇస్లాంలో శుద్ధత | 11 |
| 2 | నమాజుకు అవసరమైన శుద్ధత | 13 |
| 3 | స్త్రీలకు సంబంధించిన నియమాలు | 17 |
| 4 | బహిర్భూమి(మలమూత్ర విసర్జన)కు వెళ్ళేటప్పుడు పాటించవలసిన మర్యాదలు | 19 |
| 5 | నేను వుదూ ఎలా చేయాలి? | 23 |
| 6 | జనాబత్ (లైంగిక అశుద్ధత) కలిగి ఉన్నపుడు గుసుల్ ఎలా చేయాలి? | 34 |
| 7 | శుద్ధతలోని ప్రత్యేక సందర్భాలు | 35 |
| 8 | అభ్యాస ప్రశ్నలు | 40 |




# ఇస్లాములో శుద్ధత మరియు పరిశుభ్రత

ఇస్లాంలో శుద్ధతకు మహోన్నతమైన విలువ ఉంది. అది కేవలం నీటితో శారీరకంగా శుభ్రపడటం వరకే పరిమితం కాదు. దాని అర్థం అంతరంగ మరియు బాహ్య శుద్ధి. అంటే, ఆత్మికంగా, మానసికంగా, శారీరకంగా అపవిత్రత మరియు మాలిన్యాల నుంచి దూరంగా ఉండటం.

అంతరంగ శుద్ధత అంటే అల్లాహ్ తో భాగస్వామ్యం కల్పించడం నుండి మరియు ధర్మబద్ధ విశ్వాసానికి వ్యతిరేకంగా ఉంటే విశ్వాసాలు, మూఢనమ్మకాల నుండి హృదయాన్ని శుద్ధిపరచడం. అలాగే అసూయ, ద్వేషం, ముస్లిముల పట్ల చెడు అభిప్రాయం, క్రోధం, దురాశ, మోసం వంటి చెడు గుణాలు, లక్షణాల నుండి కూడా హృదయాన్ని శుద్ధిపరచడం.

శారీరక పరిశుభ్రత అంటే శారీరక మలినాల నుండి లేదా కొన్ని ఆరాధనలకు అడ్డుగా ఉండే లక్షణాల నుండి శుద్ధిపరచడం. ఉదాహరణకు నమాజు. ఈ అడ్డుగా ఉండే లక్షణాన్ని ఇస్లాంలో "హదస్" అని అంటారు. హదస్ ను తొలగించడానికి, వుజు చేయాలి. పెద్ద హదస్ అయితే స్నానం చేయాలి. లేదా నీళ్లు దొరకనప్పుడు తయమ్ముం (పొడి శుద్ధత) చేసుకోవాలి."





# నమాజు కోసం అవసరమైన శుద్ధత

నమాజు అనేది దాసుడికి, అతని ప్రభువుకు మధ్య జరిగే సంభాషణ. కాబట్టి ముస్లిము తన ప్రభువు ఎదుట నిలబడినప్పుడు, అతను అత్యుత్తమ స్థితిలో, శుభ్రత, శుద్ధత, వినయవినమ్రతలు  కలిగి ఉండాలి. అందుకే అల్లాహ్, ఒక ముస్లిము నమాజు చేయాలనుకున్నప్పుడు అతని దుస్తులు, నమాజు చేసే స్థలం అన్ని రకాల మాలిన్యాలు, హదస్ ల నుండి శుభ్రంగా, శుద్ధంగా  ఉండాలని విధిగావించాడు.



నమాజు చేసే వ్యక్తి తప్పనిసరిగా శుద్ధత, శుభ్రత  కలిగి ఉండవలసిన అంశాలు :

నమాజు కు ముందు పెద్ద హదస్, చిన్న హదస్, మరియు మలినాల నుండి శుద్ధంగా ఉండాలి. దాని గురించిన వివరణ ఇక్కడ ఉన్నది:

హదస్: ఇది శరీరంలో ఉండే ఒక లక్షణం, ఇది నమాజు కు అడ్డుగా ఉంటుంది. ఇది రెండు రకాలు:

1. చిన్న హదస్: ఇది మలమూత్ర విసర్జన, అపాన వాయువు వదిలినప్పుడు, నిద్రపోయినప్పుడు ఈ హదస్ కలుగుతుంది. వుదూ ద్వారా ఇది తొలగించబడుతుంది.

2. పెద్ద హదస్: దీనిని జనాబత్(లైంగిక అశుద్ధత) అని కూడా అంటారు. ఇది సంభోగం లేదా వీర్యం బయటకు వచ్చినప్పుడు కలుగుతుంది. ఇది గుసుల్ (స్నానము చేయడం తప్పనిసరి అయినపుడు శుద్ధి(తహారత్) సంకల్పముతో చేసే స్నానము) చేయడం, శరీరమంతా నీటితో శుభ్రపరచడం ద్వారా తొలగించబడుతుంది.


మలినం: ఇది భౌతిక మురికి, మలినత. మలమూత్రాలు, రక్తం వంటివి. నీటితో కడిగి శుభ్రపరచడం ద్వారా ఇది తొలగించబడుతుంది.

ఉదాహరణకు, మూత్రవిసర్జన చేయడాన్ని హదస్ అని అంటారు. మూత్రాన్ని మలినం అని అంటారు.

నమాజు చేసే వ్యక్తి అన్ని రకాల హదస్ ల నుండి, మలినాల నుండి శుభ్రంగా ఉండాలి:

- చిన్న హదస్ తో ఉంటే వుదూ చేయవలసి ఉంటుంది.
- పెద్ద హదస్ తో ఉంటే గుస్ల్ చేయవలసి ఉంటుంది.

నమాజు చేసే వ్యక్తి ఈ మూడింటిని భౌతిక మలినాల నుండి శుభ్రపరచాలి:





# స్త్రీలకు సంబంధించిన నియమాలు

శుద్ధత యొక్క నియమాలలో స్త్రీలు, పురుషులు సమానమే. కానీ అల్లాహ్ స్త్రీలను ఋతుస్రావం, గర్భధారణ, ప్రసవం వంటి వాటితో ప్రత్యేకంగా సృష్టించాడు. భూమిని నివాసయోగ్యం చేసి మానవ జాతిని కొనసాగించడం అనేది అల్లాహ్ యొక్క విజ్ఞతకు సంబంధించిన విషయం. షరియా(ఇస్లామీయ ధార్మిక శాస్త్రం), స్త్రీ యొక్క శారీరక, మానసిక నిర్మాణాన్ని పరిగణనలోకి తీసుకుంటుంది. ఋతుస్రావం మరియు ప్రసవాంతర రక్తస్రావం సమయంలో వారికి నమాజు నుండి మినహాయింపు ఇచ్చింది, కాబట్టి ఈ రెండు సమయాల్లో వారికి శుద్ధత, నమాజు లేవు. ఋతుస్రావం లేదా ప్రసవ రక్తస్రావం ముగిసినప్పుడు వారు స్నానం చేయవలసి ఉంటుంది.

ఇస్తిజ్మార్: మలమూత్ర విసర్జన స్థలాన్ని రాళ్ళు, టిష్యూలు వంటి వాటితో శుభ్రపరచడం.

స్త్రీలు జుట్టును ముడి వేసుకుంటే, జనాబత్(లైంగిక అశుద్ధత), ఋతుస్రావం లేదా ప్రసవాంతర స్రావం పూర్తయిన తరువాత స్నానం చేసేటప్పుడు ఆ ముడిని విప్పాల్సిన అవసరం లేదు. నీరు తలకు, జుట్టు అంతటికీ చేరితే సరిపోతుంది.





# బహిర్భూమి(మలమూత్ర విసర్జన) కు వెళ్ళేటప్పుడు పాటించాల్సిన మర్యాదలు

ఇస్లాం మానవుల జీవితాలను సమస్త కోణాల్లోనూ క్రమబద్ధీకరిస్తుంది, జంతువుల జీవితాలకు భిన్నంగా ఉన్నతమైన జీవితాన్ని గడపడానికి. ఇస్లాం గురించి తెలియని వారు ఊహించలేని అంశాలలో కూడా మార్గదర్శకం ఇస్తుంది, ఉదాహరణకు మలమూత్ర విసర్జన వంటి అందరికీ సహజమైన, సాధారణమైన విషయాల్లో కూడా ఇస్లాం మార్గదర్శకత్వం చేస్తుంది.

## ఇస్లాంలో మలమూత్ర విసర్జనకు సంబంధించిన కొన్ని మర్యాదలు:

- మలమూత్ర విసర్జన స్థలంలోకి (ఈ రోజుల్లో టాయిలెట్) ప్రవేశించేటప్పుడు ఎడమ కాలు ముందు పెట్టాలి. ప్రవేశించే ముందు ఈ దుఆ చదవాలి: "అల్లాహుమ్మ ఇన్నీ అఊదు బిక మినల్ ఖుబుసి వల్ ఖబాయిస్." ("అల్లాహ్ పేరుతో" ఓ అల్లాహ్ నేను అపరిశుభ్రమైన స్త్రీ పురుష జిన్నాతుల నుండి నీ శరణు కోరుచున్నాను.)

- మలమూత్ర విసర్జన స్థలం నుండి బయటకు వచ్చేటప్పుడు ముందు కుడి కాలు పెట్టాలి మరియు ఈ దుఆ చదవాలి: "గుఫ్రానక."

- మలమూత్ర విసర్జన చేసేటప్పుడు ఖిబ్లా దిశ వైపు లేదా దానికి వ్యతిరేక దిశలో ఉండకూడదు. భవనాల వెలుపల అనగా బయట ఉన్నపుడు ఇది చాలా ముఖ్యం.

- మలమూత్ర విసర్జన చేసేటప్పుడు మర్మాంగాలను ఇతరుల నుండి కప్పి ఉంచాలి. అది భవనాల లోపల లేదా వెలుపల కావచ్చు.

- రోడ్లపై, ప్రజలు కూర్చునే ప్రదేశాల్లో, ఇతరులకు ఇబ్బంది కలిగించే ప్రదేశాల్లో మలమూత్ర విసర్జన చేయకూడదు.

- నిశ్చలంగా ఉన్న, అనగా ప్రవహించకుండా ఆగి ఉన్న నీటిలో మలమూత్ర విసర్జన చేయకూడదు.

- జంతువుల, కీటకాల బొరియలలో లేదా అటువంటి వాటిలో మలమూత్ర విసర్జన చేయకూడదు.

- మూత్రం దుస్తులపై లేదా శరీరంపై చిందకుండా జాగ్రత్త వహించాలి.
- ఇస్తింజా (నీటితో మలమూత్ర విసర్జన స్థలాన్ని శుభ్రపరచడం), ఇస్తిజ్మార్ (రాళ్ళు, టిష్యూలు మొదలైన వాటితో మలమూత్ర విసర్జన స్థలాన్ని శుభ్రపరచడం) కోసం ఎడమ చేతిని ఉపయోగించాలి.

ఇస్తింజా మాత్రమే చేయవచ్చు, ఇస్తిజ్మార్ మాత్రమే చేయవచ్చు లేదా రెండూ కలిపి చేయవచ్చు. ఇది ఇస్లాం లో ఉన్న సరళత.



ఇస్లాం ముస్లిములను వారి వ్యక్తిగత పరిశుభ్రతపై శ్రద్ధ వహించమని ఆదేశిస్తుంది. అందులో మలమూత్ర విసర్జన తర్వాత చేతులను నీటితో, ఇతర శుభ్రపరిచే పదార్థాలతో శుభ్రపరచడం కూడా ఉన్నది.



# నేను వుదూ ఎలా చేయాలి?

చిత్రాల ద్వారా వదూ చేసే విధానం యొక్క వివరణ


## వుదూ చేయడానికి ముందు ఈ క్రింది విషయాలను తెలుసుకోవడం ముఖ్యం:

- నియ్యత్ (వుదూ యొక్క సంకల్పం) లేకుండా వుదూ లేదు, సంకల్ప శుద్ధి (ఇఖ్లాస్) లేకుండా నియ్యత్ లేదు. నియ్యత్(సంకల్పం) అనేది మనస్సులో చేసుకోవలసిన విషయం, నోటితో చెప్పడం కాదు.
- వుదూ యొక్క అవయవాల క్రమం కూడా ముఖ్యం. వాటి మధ్య కొనసాగింపు కూడా ముఖ్యం. ఒక అవయవాన్ని మరొక అవయవ స్థానంలో కడగకూడదు. అనగా క్రమం లేకుండా చేయకూడదు, ఒక అవయవం నుండి తదుపరి అవయవానికి మధ్య మరీ ఎక్కువ ఆలస్యం చేయకూడదు.

బార్‌కోడ్‌ను స్కాన్ చేసి  వుదూ ఎలా చేయాలో పూర్తిగా తెలుసుకోండి!



1 **నియ్యత్(సంకల్పం):** హదస్ ను తొలగించడం వంటి వాటి కోసం వుదూ చేయాలని సంకల్పం చేసుకోవాలి (అంటే, నోటితో చెప్పకుండా మన హృదయంలో నిర్ణయించుకోవాలి). నియ్యత్ లేకుండా వుదూ చెల్లదు. ఉదాహరణకు, ఆరాధన యొక్క ఉద్దేశం లేకుండా కేవలం అవయవాలను శుభ్రపరచుకోవాలనే ఉద్దేశంతో, వుదూ యొక్క సంకల్పం లేకుండా కేవలం అవయవాలను శుభ్రపరచుకునే ఉద్దేశంతో వుదూ వలె చేస్తే అది వుదూ అనబడదు.



2 **బిస్మిల్లాహ్:** వుదూ ప్రారంభంలో బిస్మిల్లాహ్ చెప్పడం అనేది సున్నతు(దైవప్రవక్త వారి ఆదర్శం). "బిస్మిల్లాహ్" అని చెప్పి వుదూ ప్రారంభించాలి. తర్వాత వీలైతే, నోటిని శుభ్రపరచడానికి మిస్వాక్(పంటిపుల్ల) ఉపయోగించాలి.



3

**చేతులను కడగడం:** మణికట్టు వరకు చేతులను మూడుసార్లు కడగాలి. వేళ్ళ చివరల నుండి మణికట్టు వరకు కడగాలి.

4

**పుక్కిలించడం,** ముక్కులో నీళ్ళు పోనించడం లేదా పీల్చడం మరియు ముక్కు నుండి నీటిని తీయడం.

a- పుక్కిలింపు, ముక్కులో నీళ్ళు పీల్చుకుని, ముక్కు శుభ్రం చేసుకోవడం: పుక్కిలించే విధానం: నోటిలో నీళ్ళు పోసుకుని, లోపల తిప్పుతూ, ఆ తర్వాత ఉమ్మివేయడం.

b- ముక్కులో నీళ్ళు పీల్చుకోవడం: కుడి చేత్తో నీళ్ళు తీసుకుని, శ్వాస ద్వారా ముక్కులోకి పీల్చుకోవడం.





c- ముక్కు శుభ్రం చేసుకోవడం: శ్వాస ద్వారా ముక్కులోని నీళ్ళను ఎడమ చేత్తో బయటకు తీయడం.

d- ఉపవాసం ఉన్నప్పుడు తప్ప, పుక్కిలింపు మరియు ముక్కులో నీళ్ళు పీల్చడం పై శ్రద్ధ వహించడం అనేది సున్నతు.

e- పుక్కిలింపు యొక్క రెండు విధానాలు ఉన్నాయి:

- కలిపి చేయడం: ఒకేసారి నీటిని తీసుకుని, దానిలో సగంతో పుక్కిలింపు, మిగతా సగంతో ముక్కు శుభ్రపరచడం. దీనిని మూడు మూడు సార్లు నీరు తీసుకుని చేయాలి.
- విడివిడిగా చేయడం: పుక్కిలింత కోసం విడిగా నీరు తీసుకోవడం, ముక్కు శుభ్రపరచడం కోసం విడిగా నీరు తీసుకోవడం. దీనిని మూడుసార్లు చేయాలి.



5 **ముఖం కడగడం:** ముఖం అంటే పొడవులో నుదిటి అంచున సాధారణంగా జుట్టు మొలిచే చోటు నుండి గడ్డం చివరి భాగం వరకు మరియు వెడల్పులో రెండు చెవుల మధ్య ఉండే భాగం.







ముఖంలోని ప్రతి వెంట్రుకను శుభ్రంగా కడుక్కోవడం తప్పనిసరి. అంటే, గడ్డంలోని చిన్న చిన్న వెంట్రుకలు, మీసం, కనుబొమ్మలు, కనురెప్పలు, మరియు కింది పెదవి కింద పెరిగే వెంట్రుకలన్నీ కూడా శుభ్రంగా కడుక్కోవాలి.

6

**చేతులు కడగడం:** కుడి చేతిని వేళ్ళ చివరల నుండి కడగడం ప్రారంభించాలి. వేళ్ళ మధ్య శుభ్రపరచాలి. తర్వాత మోచేయి వరకు నీరు చేరేటట్లు చేయాలి. తర్వాత ఎడమ చేతికి కూడా అలాగే చేయాలి.







7 **తల పై మసహ్ (తడిచేతులతో తుడవడం) :** మళ్ళీ నీటితో అరచేతులను తడుపుకోవాలి. తడిసిన చేతులను నుదుటిపై ఉంచి, తల వెనుక వరకు తీసుకువెళ్ళాలి. తర్వాత మళ్ళీ మొదలుపెట్టిన చోటికి తీసుకురావాలి. ఇందులో బట్టతల ఉన్నవారికి, జుట్టు ఉన్నవారికి మధ్య ఎటువంటి వ్యత్యాసం లేదు.







8 **చెవుల మసహ్ చేయడం:** తలకు మసహ్ చేసిన నీటితోనే చెవులను కూడా మసహ్ చేయవచ్చు. చెవులకు మసహ్ చేసే విధానం: చూపుడు వెళ్ళను చెవుల లోపలి భాగంలో తుడవాలి అదే సమయంలో బొటనవేలుతో చెవుల వెలుపలి భాగాన్ని తుడవాలి. ఈ విధంగా చెవులను లోపల, బయట మసహ్ చేయాలి.

తల, చెవులను ఒకసారి మాత్రమే  మసహ్ చేయవలసి ఉంటుంది. వుదూ యొక్క ఇతర చర్యలను మూడుసార్లు చేయాలి. మూడు సార్లు చేయడం అనేదిపరిపూర్ణత అనబడుతుంది. రెండుసార్లు లేదా ఒకసారి కూడా చేయవచ్చు.









9

**కాళ్ళు కడగడం:** కుడి కాలు నుండి ప్రారంభించాలి. వేళ్ళ చివరల నుండి చీలమండ వరకు కడగాలి (చీలమండ అంటే పాదం, కాలి మధ్య ఉండే రెండు ఎముకలు). వేళ్ళ మధ్య శుభ్రపరచాలి. మడమ (పాదం వెనుక భాగం), పాదాల పైభాగాన్ని కడగడంలో శ్రద్ధ వహించాలి. తర్వాత ఎడమ కాలిని కూడా కుడి కాలు లాగానే కడగాలి.







**10** దుఆ: వుదూ పూర్తి చేసిన తర్వాత ఈ దుఆ చదవడం సున్నత్:

"అష్హదు అల్లా ఇలాహ ఇల్లల్లాహు వహ్'దహు లా షరీక లహు. వ అష్'హదు అన్న ముహమ్మదన్ అబ్దుహు వ రసూలుహు." (సకలరాశి సృష్టికర్త అయిన అల్లాహ్ తప్ప నిజమైన ఆరాధ్యుడు ఎవడూ లేడని ఆయన ఒక్కడేనని ఆయనకు సాటి ఎవరూ లేరని మరియు ప్రవక్త ముహమ్మద్ (స) అల్లాహ్ యొక్క దాసుడు మరియు సందేశహరుడు అని నేను సాక్ష్యమిస్తున్నాను)

తర్వాత దీనిని కూడా చదవవచ్చు:

"అల్లాహుమ్మజ్ అల్నీ మినత్తవ్వాబీన. వజ్ అల్నీ మినల్ ముతతహ్హిరీన్." (ఓ అల్లాహ్! నన్ను పశ్చాత్తాప పడేవారిలోనూ, పరిశుభ్రత పాటించే వారిలోనూ చేర్చు)

గమనికలు:

1. తల, చెవులను ఒకసారి మాత్రమే మసహ్(తడి చేతితో తుడుచుకోవడం) చేయాలి. వుదూలోని మిగతా ఆచరణలను మూడు సార్లు చేయడం ఉత్తమం. లేదా రెండు సార్లు, లేదా ఒక్కసారి చేయవచ్చు – కనీసం ఒకసారి చేయడం అనేది తప్పనిసరి(వాజిబ్).

2. వుదూ యొక్క అవయవాల క్రమం ముఖ్యం. ఒక అవయవాన్ని మరొక అవయవ స్థానంలో చేయకూడదు.

3. అవయవాలను కడగడంలో కొనసాగింపు కూడా ముఖ్యం. ఒక అవయవం నుండి తదుపరి అవయవానికి మధ్య మరీ ఎక్కువ ఆలస్యం చేయకూడదు.

## జనాబత్(లైంగిక అశుద్ధత) కలిగి ఉన్న స్థితిలో గుసుల్ (స్నానము చేయడం తప్పనిసరి అయినపుడు శుద్ధి(తహారత్) సంకల్పముతో చేసే స్నానము) ఎలా చేయాలి?

జనాబత్ స్థితిలో స్నానం(గుసుల్) చేసే రెండు పద్ధతులు ఉన్నాయి: ఒకటి వాజిబ్(తప్పనిసరి), రెండు పరిపూర్ణతకు సంబంధించినది.

వాజిబ్ ఇలా ఉంటుంది:

1. పెద్ద హదస్ ను తొలగించుకోవడానికి గుసుల్ (స్నానము చేయడం తప్పనిసరి అయినపుడు శుద్ధి(తహారత్) సంకల్పముతో చేసే స్నానము) చేయాలని మనస్సులో సంకల్పం చేసుకోవలసి ఉంటుంది.
2. పుక్కిలింపు మరియు ముక్కులో నీరు పోనించి శుభ్రపరచడంతో పాటు శరీరమంతా నీటితో శుభ్రపరచాలి.

పరిపూర్ణ స్నానంలో వాజిబ్(కనీస తప్పనిసరి అంశం), ముస్తహబ్ (చేయడం ఉత్తమం) రెండూ ఉంటాయి. ఇది ఇలా ఉంటుంది:

1. చేతులను కడగాలి.
2. మర్మాంగాలపై నీరు పోయాలి, ఎడమ చేతితో శుభ్రపరచాలి.
3. పూర్తిగా వుదూ చేయాలి. కాళ్ళను చివరిలో కూడా కడగవచ్చు.
4. తలను మూడుసార్లు కడగాలి.
5. స్త్రీలు జుట్టును ముడి వేసుకుంటే, జనాబత్(లైంగిక అశుద్ధత), ఋతుస్రావం లేదా ప్రసవాంతర స్రావం పూర్తయిన తరువాత స్నానం చేసేటప్పుడు ఆ ముడిని విప్పాల్సిన అవసరం లేదు. నీరు తలకు, జుట్టు అంతటికీ చేరితే సరిపోతుంది.
6. శరీరం యొక్క కుడి భాగాన్ని పూర్తిగా కడగాలి.
7. తర్వాత శరీరం యొక్క ఎడమ భాగాన్ని పూర్తిగా కడగాలి.

## శుద్ధతలోని ప్రత్యేక సందర్భాలు:


### తయమ్ముమ్:

ఇస్లాంలోని సరళతలలో ఒకటి, వుదూ లేదా గుస్ల్ చేయడానికి నీరు సులభంగా దొరకకపోతే, దానికి ప్రత్యామ్నాయాలను అనుమతించబడడం. ఉదాహరణకు, ప్రయాణంలో ఉన్నప్పుడు, త్రాగడానికి మాత్రమే నీరు ఉండి, కొనడానికి నీరు దొరకకపోవడం లేదా చాలా ఖరీదుగా అమ్ముతున్నప్పుడు. లేదా అనారోగ్యం వల్ల నీరు ఉపయోగించలేకపోవడం, వుదూ చేయడానికి ఎవరూ సహాయం చేయకపోవడం. లేదా చలి ఎక్కువగా ఉండి, అతనికి హాని కలిగించే అవకాశం ఉన్నప్పుడు. ఇలాంటి సందర్భాలలో తయమ్ముమ్(పొడి శుద్ధి) చేసుకోవడం అనేది ధర్మబద్ధం. అంటే, శుద్ధి కోసం మట్టిని ఉపయోగించడం.

### తయమ్ముమ్ ఎలా చేయాలి?

తయమ్ముమ్ చేయాలని మనస్సులో సంకల్పం చేసుకోవాలి. తర్వాత అరచేతులతో ఒకసారి మట్టి పై  కొట్టాలి. తర్వాత ఆ అరచేతులతో కేవలం మన ముఖం మరియు అరచేతులను తుడుచుకోవాలి(మసహ్).

చిన్న హదస్, పెద్ద హదస్ రెండింటికీ తయమ్ముమ్ ఒకేలా ఉంటుంది. తయమ్ముమ్ చేసుకున్నా తర్వాత శుద్ధత అవసరమైన అన్ని ఆరాధనలను చేయవచ్చు. నీరు దొరికితే లేదా నీరు ఉపయోగించగలిగితే తయమ్ముమ్ చెల్లదు. శుద్ధత  కోసం నీరు ఉపయోగించవలసి ఉంటుంది.






## ఖుఫ్ఫైన్(చర్మంతో చేసిన మేజోళ్ళు), జౌరబైన్(వస్త్రంతో చేసిన మేజోళ్ళు) పై మసహ్ చేయడం :

ఖుఫ్ఫైన్ లేదా బూట్లు వంటి వాటిని లేదా జౌరబైన్ వంటి వాటిని ధరించి ఉంటే వుదూ చేసేటప్పుడు వాటిని తీసేయాల్సిన అవసరం లేదు. కాళ్ళు కడగడానికి వచ్చినప్పుడు, తడిసిన చేతితో ఖుఫ్ఫైన్ లేదా జౌరబైన్ పై భాగాన్ని తడిచేతితో తుడిస్తే(మసహ్) సరిపోతుంది. కానీ వాటిని శుద్ధత(తహారా/వదూ స్థితిలో)లో ఉన్నప్పుడు ధరించి ఉండడం అనేది షరతు. ఒకవేళ వదూ లేని స్థితిలో ధరించి ఉంటే మాత్రం వాటిని తీసి కాళ్ళు కడుక్కోవాలి.

స్థానికులు ఒక రోజు, ఒక రాత్రి పాటు మసహ్ చేయవచ్చు. ప్రయాణంలో ఉన్నవారు మూడు రోజులు, మూడు రాత్రుల పాటు మసహ్ చేయవచ్చు.





## కట్టుపై మసహ్ చేయడం :

కట్టు అంటే విరిగిన లేదా గాయపడిన అవయవానికి కట్టే బ్యాండేజీ లేదా కట్టు. ఈ కట్టు వుదూ చేయవలసిన ఏదైనా అవయవంపై ఉంటే, వుదూ చేసేటప్పుడు ఆ కట్టు పై తడి చేతితో తుడవడం(మసహ్ చేయడం) అనేది ధర్మబద్ధం. కట్టు అవసరం తొలగిపోయే వరకు ఇలా చేయవచ్చు. కట్టును శుద్ధత కలిగిన స్థితిలో ఉన్నపుడు(వుదూ స్థితిలో) కట్టాలనే షరతు లేదు.


అవయవంలోని కొంత భాగం కనిపిస్తూ, కడగడం వలన హాని లేకపోతే, ఆ భాగాన్ని కడగాలి. కట్టు ఉన్న మిగతా భాగాన్ని మసహ్ చేయాలి.

# ముగింపు:

వుదూ, గుస్ల్, తయమ్ముమ్ గురించి చెప్పే ఆయత్ చివరలో అల్లాహ్ ఇలా సెలవిస్తున్నాడు : అల్లాహ్ మిమ్మల్ని ఎలాంటి ఇబ్బందికీ గురిచేయదలచుకోడు. మీరు కృతజ్ఞులయ్యేందుకు మిమ్మల్ని పరిశుద్ధులుగాచేసి, మీపై తన అనుగ్రహాన్ని సంపూర్ణంగావించాలన్నదే ఆయన అభిలాష! (అల్ మాయిదా : 6)

దీని అర్థం: నమాజు కోసం లేచినప్పుడు వుదూ, జనాబత్(లైంగిక అశుద్ధత) తర్వాత గుస్ల్, తయమ్ముమ్ చేయడం వంటివి అల్లాహ్ మీపై విధిగా చేసినపుడు, (ఆయన దీని ద్వారా మీపై ఎలాంటి ఇబ్బంది కలిగించాలని అనుకోవడం లేదు). అనగా, ఆయన దీని ద్వారా మీకు ఇబ్బంది, కష్టం కలిగించాలని అనుకోవడం లేదు. కానీ ఆయన దీని ద్వారా మిమ్మల్ని పరిశుద్ధులుగా చేయాలనుకుంటున్నాడు. అంటే, భౌతిక, ఆధ్యాత్మిక మాలిన్యాలు, అశుద్ధత నుండి మీ మనసులను శుభ్రపరచాలనుకుంటున్నాడు. వాటికి అంటుకున్న పాపాలు, మురికిని తొలగించాలనుకుంటున్నాడు. (ఆయన తన అనుగ్రహాన్ని మీపై పూర్తి చేయాలనుకుంటున్నాడు). అనగా, ఆయన దీని ద్వారా విశ్వాసులైన మీపై తన అనుగ్రహాన్ని పూర్తి చేయాలనుకుంటున్నాడు. ఆయన మీకు సులభమైన నియమాలు, గొప్ప మర్యాదలు, ఉన్నత విధులను విధిగావించాడు . ఆయన తన అనుగ్రహం, దయ, ధార్మిక నియమాలకు మీరు కృతజ్ఞత చూపించడానికి. ఎందుకంటే మీరు కృతజ్ఞత చూపిస్తే, ఆయన తన అనుగ్రహాన్ని, దయను మరింతగా పెంచుతాడు.

అంతిమంగా, అల్లాహ్ కే అన్ని విషయాలు బాగా తెలుసు. అల్లాహ్ యొక్క అనుగ్రహం, శాంతి, ఆశీస్సులు ఆయన దాసుడు, దైవప్రవక్త అయిన ముహమ్మద్(సల్లల్లాహు అలైహి వసల్లం) పై కురియుగాక.





# అభ్యాస ప్రశ్నలు

**1** సరైనదానిని లేదా తప్పును గుర్తించండి:

- [ ] ఇస్లాంలో పరిశుభ్రత అనేది దుస్తులు, శరీరం, ప్రదేశాలకు మాత్రమే పరిమితం.
- [ ] వుదూ అనేది కళ్ళు, చేతులు, కాళ్ళు చేసిన పాపాల నుండి దాసుడిని శుద్ధిపరుస్తుంది.
- [ ] ఋతుస్రావంలో ఉన్న స్త్రీకి ఉపవాసం మినహాయించబడుతుంది, నమాజు మినహాయించబడదు.
- [ ] నోటిలో నీళ్లు తీసుకుని పుక్కిలించడాన్ని ఇస్తింషాఖ్ అంటారు.
- [ ] నీటిని తీసుకుని ఒకేసారి పుక్కిలింపు, ముక్కు శుభ్రపరచడం చేయడం చెల్లదు.
- [ ] ముఖం కడగడంలో నుదురును కడగడం అనేది తప్పనిసరి కాదు.
- [ ] వుదూ చేసేటప్పుడు పాదాల వెనుక భాగాన్ని కడగడం మరచిపోవడం అనేది సాధారణ జరిగే తప్పులలో ఒకటి.
- [ ] జనాబత్(లైంగిక అశుద్ధత) స్థితికి గురైనపుడు స్నానం చేయడంలో వాజిబ్ ఏమిటంటే, పుక్కిలింపు, ముక్కులో నీరు పోనించి శుభ్రపరచడంతో పాటు శరీరమంతా నీటితో శుభ్రపరచడం.
- [ ] చిన్న హదస్ స్థితిలో తయమ్ముమ్ చేసే విధానం, పెద్ద హదస్ స్థితిలో తయమ్ముమ్ చేసే విధానం వేరువేరుగా ఉంటాయి.
- [ ] సాక్సులపై మసహ్ చేసే షరతులలో ఒకటి, వాటిని వుజూ చేసి ఉన్న స్థితిలో ధరించాలి.
- [ ] అవసరం ఉన్నంత వరకు కట్టు మీద మసహ్ చేయడం (తడిచేతితో తుడవడం) అనేది చెల్లుతుంది.

2 నమాజు కోసం వుదూ చేయడం అనేది తప్పనిసరి అని చెప్పే ఒక ఋజువును తెలపండి?

........................................................................................................................

........................................................................................................................

3 ఒక ముస్లిము మరచిపోయి, వుదూ లేకుండా నమాజు చేస్తే, అతని నమాజు:

☐ చెల్లుతుంది ☐ చెల్లదు

4 సరైన సమాధానాలను ఎంచుకోండి:

1. శుద్ధత అవసరమైన సందర్భాలు:

☐ ఉపవాసం ☐ నమాజు ☐ అల్లాహ్ ను స్మరించడం (దిక్ర్)

2. మలమూత్ర విసర్జన స్థలాన్ని రాళ్ళు లేదా టిష్యూలతో తుడుచుకోవడాన్ని ఇలా అంటారు:

☐ ఇస్తింజా ☐ ఇస్తిజ్మార్ ☐ ఇస్తింసార్

# అభ్యాస ప్రశ్నలు

**5** వుదూ యొక్క మూడు విశిష్ఠతలను తెలపండి?

......................................................................................................................

......................................................................................................................

......................................................................................................................

**6** కింది వాటిని పూర్తి చేయండి:

1. నమాజు చేసే వ్యక్తి నమాజుకు ముందు .......................................... నుండి తనకుతాను శుద్ధపరచాలి.
2. బహిర్భూమి(మలమూత్ర విసర్జన)కు వెళ్ళేటప్పుడు పాటించాల్సిన మర్యాదలు: .......................... మరియు ......................................
3. మనం వుదూను .......................... అని చెప్పి ప్రారంభిస్తాము. తర్వాత వీలైతే, నోటిని శుభ్రపరచడానికి ................................ ఉపయోగిస్తాము
4. ఖుఫ్ఫైన్ పై మసహ్ చేయడానికి గల గడువు: నివాసితులకు ....................... ప్రయాణంలో ఉన్నవారికి ......................................

**7** ఇస్లాం భౌతిక, ఆత్మిక, మానసిక పరిశుద్ధతలను అందించినది. ప్రతిదానికి ఒక ఉదాహరణ ఇవ్వండి.

......................................................................................................................

......................................................................................................................

8 మలినం అంటే ఏమిటి?

..................................................

..................................................

9 ఇస్తింషాఖ్, ఇస్తిన్జార్ మధ్య వ్యత్యాసం ఏమిటి?

..................................................

..................................................

10 వుదూ తర్వాత చదవాల్సిన దుఆ మీకు తెలుసా? దానిని తెలపండి.

..................................................

..................................................

11 ముస్తహబ్(ఉత్తమం) అయిన పరిపూర్ణ గుస్ల్ యొక్క విధానాన్ని తెలపండి?

..................................................

..................................................

12 వుదూ చేయడానికి నీరు దొరకకపోతే, నమాజు సమయం వస్తే, అతను ఏమి చేయాలి?

..................................................

..................................................

# వుదూ ఒక గొప్ప ఆరాధన

వుదూ అనేది ఇస్లాం యొక్క గొప్ప ఆరాధనలలో ఒకటి అని ఏ ముస్లిము కూడా తెలుసుకోకుండా ఉండడు. అది మన పాపాలను, తప్పులను కడిగేసుకునే మార్గం. ముస్లిములు పునరుత్థాన రోజున వుదూ యొక్క ప్రభావంతో ముఖాలు తేజస్సుతో ప్రకాశిస్తూ వస్తారని దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) వారు సెలవిచ్చారు. ప్రతి విశ్వాసి తన శక్తిమేరా ఈ నమాజును ఆచరించవలసి ఉంటుంది. కాబట్టి విశ్వాసి నేర్చుకోవలసిన, నేర్పించాల్సిన అత్యంత ముఖ్యమైన విషయాలలో ఇది ఒకటి.

ఈ చిరు పుస్తకంలో శుద్ధత, వుదూ, దానిని ఎలా చేయాలో వివరించడానికి మేము శ్రద్ధ వహించాము. వుదూ ఎలా చేయాలో వీడియో ద్వారా కూడా చూడవచ్చు. బార్ కోడ్ స్కాన్ చేయండి.




يجوز
1:32 / 7:17

ఇస్లాం గురించి వివిధ
భాషల్లో చర్చించు

ఇస్లాం గురించి మరింత
తెలుసుకోవడానికి

వుదూ అనేది ఇస్లాం యొక్క గొప్ప ఆరాధనలలో ఒకటి అని ఏ ముస్లిము కూడా తెలుసుకోకుండా ఉండడు. అది మన పాపాలను, తప్పులను కడిగేసుకునే మార్గం. ముస్లిములు పునరుత్థాన రోజున వుదూ యొక్క ప్రభావంతో ముఖాలు తేజస్సుతో ప్రకాశిస్తూ వస్తారని దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) వారు సెలవిచ్చారు. ప్రతి విశ్వాసి తన శక్తిమేరా ఈ నమాజును ఆచరించవలసి ఉంటుంది. కాబట్టి విశ్వాసి నేర్చుకోవలసిన, నేర్పించాల్సిన అత్యంత ముఖ్యమైన విషయాలలో ఇది ఒకటి.

ఈ చిరు పుస్తకంలో శుద్ధత, వుదూ, దానిని ఎలా చేయాలో వివరించడానికి మేము శ్రద్ధ వహించాము. వుదూ ఎలా చేయాలో వీడియో ద్వారా కూడా చూడవచ్చు. బార్ కోడ్ స్కాన్ చేయండి.

osoulcenter

www.osoulcontent.org.sa

ISO 9001

ఈ పుస్తకాన్ని మరియు ఇతర పుస్తకాలను
ఒసుల్ స్టోర్ నుండి డౌన్లోడ్ చేసుకోవచ్చును

OSOUL STORE

osoulstore.com